గంజాయి తాగుతున్న విద్యార్థుల అరెస్ట్

హసన్‌పర్తి/సుబేదారి, నవంబర్ 14 : మండలంలోని ఓ ప్రైవేట్ యూనివర్సిటీలో గంజాయి తాగుతున్న సుమారు 10 మంది విద్యార్థులను నార్కోటిక్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు వారిని హసన్‌పర్తి సీఐ చేరాలుకు అప్పగించారు. వీరిని పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ విషయంపై సీఐ చేరాలును వివరణ కోరగా పూర్తి వివరాలు శుక్రవారం వెల్లడిస్తామని తెలిపారు. కాగా, లిక్విడ్ గంజాయిని బాటిల్‌లో పోసుకొని, దానిపై రంధ్రం చేసి గంజాయి సిగరేట్ అంటించి విద్యార్థులు ఆ పొగను పీల్చి, మత్తులో తూగుతున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

హుండీ డబ్బులు చోరీ

ఆత్మకూరు, నవంబర్ 14 : పంచలింగాల శివాలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి హుండీ తాళం పగలగొట్టి డబ్బులు ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వంగాల బుచ్చిరెడ్డి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం ఉదయం పూజారి రవీందర్ శర్మ ఆలయంలోని వెళ్లి చూడగా హుండీ కనిపించ లేదు. ప్రహరీ పక్కన హుండీ తాళం పగలగొట్టి కనిపించిందన్నారు. ఈ మేరకు చైర్మన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

21 నుంచి లోక్ మంథన్ అంతర్జాతీయ సదస్సు

హనుమకొండ, నవంబర్ 14 : హైదరాబాద్‌లో ఈ నెల 21 నుంచి 24 వరకు మంథన్ 2024 అంతర్జాతీయ సదస్సు, సాంస్కృతిక ఉత్సవం నిర్వహించనున్నట్లు ప్రజ్ఞా ప్రవాహ నేషనల్ కన్వీనర్ నందకుమార్ తెలిపారు. గురువారం బాలసముద్రంలోని సామ జగన్మోహన్ మెమోరియల్ హాల్‌లో ఆయన మాట్లాడారు. ఇది భారతీయ సాంస్కృతిక ఏకత్వాన్ని ప్రదర్శించే దేశంలోని అతిపెద్ద ఉత్సవమన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు మామిడి గిరిధర్, వరంగల్ అధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి, చామర్తి ప్రభాకర్, బుచ్చిబాబు, రిటైర్డ్ ప్రొఫెసర్ సంజీవ పాల్గొన్నారు.

స్కిల్స్‌పై పట్టు సాధించాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : ప్రస్తుత జాబ్ మార్కెట్‌లో పోటీ తట్టుకోవాలంటే హైటెక్ స్కిల్స్‌పై పట్టు సాధించాలని కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. జియాలజీ విభాగంలో 'జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ల్యాబ్, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం ప్రారంభించి మాట్లాడారు. అమెరికా బోర్న్ టెక్ సొల్యూషన్స్ సంస్థ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ యుగంధర్ గూడూరు మాట్లాడుతూ రిమోట్ సెన్సింగ్‌లో ఉద్యోగావకాశాలు ఉన్నాయన్నారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించడానికి ఆసక్తి గల ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలకు ఐఈఎల్టీఎస్, జీఆర్‌ఈ, టోఫెల్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మురళీధర్‌రెడ్డి తెలిపారు. శిక్షణ హైదరాబాద్‌లో ఉంటుందని, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో(2), విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో ఈ నెల 18 నుంచి 30 వరకు హైదరాబాద్‌లో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-23236112 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★Operation Theater Boys, Medical Shop Assts. & Computer Operators/Administrators /Supervisors Required Cont: Guardian Hospital, Mulugu 'X' Road, Wgl. 12 to 2 pm
NTW-450

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గ్రానైట్ ఫ్యాక్టరీల్లో హుక్కా..!

ఎల్కతుర్తి గ్రానైట్ ఫ్యాక్టరీల నుంచి హుక్కా గన్‌తో వెళుతున్న యువకులు

- పరిశ్రమలపై నిఘా కరువు
- ఎల్కతుర్తి పరిసరాల్లో పెరుగుతున్న హుక్కా వినియోగం
- పోలీసులు చర్య తీసుకోవాలని డిమాండ్

హనుమకొండ సబర్బన్, నవంబర్ 14 : జిల్లాలో గంజాయి, హుక్కా వినియోగం విచ్చల విడిగా విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం 'నమస్తే తెలంగాణ'లో గంజాయిపై కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన కమిషనర్ జిల్లా పోలీసు వర్గాలను అప్రమత్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని సిబ్బందితో కాకుండా ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. అయితే, ఎల్కతుర్తి మండల కేంద్రం శివారులో 40 వరకు గ్రానైట్ కటింగ్ పరిశ్రమలు వెలిశాయి. వీటిని 90 శాతం వరకు ఇతర రాష్ర్టాలకు చెందిన వారే నెలకొల్పారు. ఇందులో హుక్కా వినియోగం పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఈ ఫ్యాక్టరీల్లో సుమారు రెండు వేల మంది వరకు పలు రాష్ర్టాలకు చెందిన కార్మికులు పని చేస్తున్నారు. వీరిలో అనేక మంది ఎలాంటి ధ్రువీకరణ పత్రం లేని వారే ఉన్నట్లు గతంలోనే గుర్తించారు. ఇందులో బర్మా దేశం నుంచి అక్రమంగా దేశంలోకి చొరబడ్డ లొహింగ్యాలు కూడా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వీరిపై స్థానిక పోలీసులు దృష్టి సారించి వారి వివరాలను నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు. లేకపోతే వారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి తప్పించుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఆయా పరిశ్రమల యజమానులు విచ్చల విడిగా హుక్కాను వినియోగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇందులో నిషేధిత డ్రగ్స్‌ను కూడా వాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మండల కేంద్రంలో క్రమంగా అభివృద్ధి చెందుతున్న గ్రానైట్ పరిశ్రమల్లో జరుగుతున్న విషయాలపై పోలీసులు ప్రత్యేక దృష్టిని సారిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల గ్రానైట్ కార్మికులు హుక్కా గన్‌ను తరలిస్తూ తరుచుగా కనబడడం విశేషం.

నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ

హసన్‌పర్తి, నవంబర్ 14 : భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నిరుద్యోగ మహిళలకు జర్దోషి మగ్గం వర్క్‌లో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ బాస రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుకొండ, వరంగల్, జయశంకర్‌భూపాలపల్లి, జనగామ, ములుగు, మహబూబాబాద్ జిల్లాల వారు దరఖాస్తు చేసుకోవచ్చును. 18 నుంచి 45 సంవత్సరాల వయసు ఉండి తెలుగులో రాయడం, చదవడం వచ్చి ఉండాలి. 4 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలు తీసుకొని భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఎస్‌బీఐ ఆర్‌ఎస్‌ఇటీఐ) సంస్కృతీ విహార్, టీటీడీసీ హసన్‌పర్తిలో పేర్లు సమోదు చేసుకోవాలి. వివరాలకు 9704056522, 9849307873, 6281260878, 9949108934 సంప్రదించాలని ఆయన కోరారు.

మంజులకు చెక్కు అందజేస్తున్న సీపీ

మహిళా మావోయిస్ట్ లొంగుబాటు

రూ.20లక్షల రివార్డు అందజేత

సుబేదారి, నవంబర్ 14 : మావోయిస్ట్ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, సౌత్ సబ్ జోనల్ బ్యూరో కోడి మంజుల ఆలియాస్ నిర్మల వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ఎదుట లొంగిపోయింది. గురువారం హనుమకొండలోని కమిషనరేట్‌లో సీపీ మంజులకు రూ.20లక్షల రివార్డు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం బుధరావుపేటకు చెందిన మంజుల 1994లో పీపుల్స్‌వార్‌లో చేరింది. 1999లో నర్సంపేట దళ సభ్యుడు సురేందర్‌ను వివాహం చేసుకుంది. 2000లో సురేందర్ పోలీసులకు లొంగిపోయాడు. ఈ క్రమంలో మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ నేతృత్వంలో ప్రెస్ టీం ప్రొటెక్షన్ ప్లాటూన్‌లో పనిచేసింది. 2007లో మణుగూరు దళ కమాండర్‌గా, 2012లో దర్బా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా, 2022లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. మంజుల 2013లో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు 27మంది పోలీసులను కాల్చివేసిన దాడితో పాటు చిట్యాల, నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో నిందితురాలు. అనారోగ్యం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాల ద్వారా కుటుంబ సభ్యులతో జీవించాలని మంజుల లొంగిపోయినట్లు సీపీ తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

సోమిడి యూహెచ్‌సీని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

వరంగల్, నవంబర్ 14: యూహెచ్‌సీలకు వచ్చే డయాబెటిస్ పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌వో అప్పయ్య అన్నారు. గురువారం ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా సోమిడి పట్టణ ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయాబెటిస్ పేషెంట్‌లకు ప్రతి నెలా మందులను ఉచితంగా అందించడంతో పాటు వారికి ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. టీ డయాగ్నస్టిక్ హబ్‌కు అన్ని పరీక్షల శాంపిల్స్ పంపించాలని సిబ్బందికి సూచించారు.

ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

కాజీపేట : రైల్వే కార్మికులు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని రైల్వే దవాఖాన సీనియర్ ఎంఎస్ నిరంజన్ రావు సూచించారు. ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా రైల్వే దవాఖానలో రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైల్వే వైద్యులు నరేందర్, యాకూబ్, హరిబాబు, చీఫ్ మాట్రిన్ రజియా బేగం, సులోచన, మనీషా, భిక్షపతి, లక్ష్మీప్రసాద్, సంతోష్, గోపి, రూప పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని కాపాడిన పోలీసులు

ఎల్కతుర్తి, నవంబర్ 14 : వ్యక్తిగత సమస్యలతో మండలంలోని ఇందిరానగర్ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని పోలీసులు కాపాడారు. ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లా మల్లంపల్లి మండలం శాంతినగర్‌కు చెందిన గంట కిరణ్ వ్యక్తిగత సమస్యలతో మనస్తాపం చెంది ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. గురువారం సాయంత్రం ఆత్మహత్య చేసుకునేందుకు పురుగుల మందు డబ్బాతో ఇందిరానగర్ గ్రామ శివారులోకి వచ్చాడు. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్సై అక్కడికి చేరుకొని మందు డబ్బాను లాక్కొని అతడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌కు తరలించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

మిడ్‌డే మీల్స్ చార్జీలు పెంచాలని ధర్నా

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా మిడ్‌డే మీల్స్ చార్జీలను పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఎంఈవో విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.అరుణ్, అజయ్, సాయి, రాకేశ్‌రెడ్డి, అభిషేక్, లెనిన్, ఉదయ్, రాహుల్, వంశీ, సూరాజ్, మధు, పవన్, మల్లేశ్, అజయ్, దయాకర్, సాయికుమార్ పాల్గొన్నారు.

సంస్కార వికాస శిక్షణ కార్యక్రమం

ఐనవోలు, నవంబర్ 14 : ఒంటిమామిడిపల్లి జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు సంస్కార వికాసంపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈవో ఆనందం తెలిపారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓరుగుల్లు వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, జిల్లా సంక్షేమ అధికారి జయంతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సకినాబి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కంజాపురం దామోదర్, హెచ్‌ఎం సదానందం పాల్గొన్నారు.

మార్చి వరకు అందుబాటులోకి ఫాతిమా బ్రిడ్జి

పనులను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

కాజీపేట : బ్రిడ్జి మ్యాపును పరిశీలిస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య తదితరులు

కాజీపేట, నవంబర్ 14 : కాజీపేటలోని ఫాతిమా సమాంతర బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలోనే పూర్తి కానున్నట్లు ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను కలెక్టర్ ప్రావీణ్యతో వారు గురువారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఛత్తీస్‌గఢ్ నుంచి బ్రిడ్జికి కావాల్సిన మెటీరియల్ రాగానే బ్రిడ్జి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచుతామన్నారు. మార్చి వరకు ఫాతిమా సమాంతర బ్రిడ్జి అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ నెల 21న రైల్వే జీఎంను కలిసి పెండింగ్‌లో ఉన్న రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

న్యూశాయంపేట : గ్రేటర్ 49 డివిజన్ పరిధి మైత్రివనం కాలనీలో నిర్మించనున్న రోడ్డు పనులకు గురువారం స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.కోట్లతో ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో జిల్లా గ్రంథాలయానికి నూతన చైర్మన్..

హనుమకొండ చౌరస్తా : వారంరోజుల్లో జిల్లా గ్రంథాలయానికి నూతన చైర్మన్‌ను నియమిస్తామని ఎమ్మెల్యే నాయిని అన్నారు. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయ సిబ్బందికి వేతనాల జాప్యంపై రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శశిజాదేవి, లైబ్రేరియన్లు మన్సూర్, పురుషోత్తంరాజు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరసనకు సంఘీభావం

హనుమకొండ : కలెక్టర్, మరో అధికారిపై జరిగిన దాడిని నిరసిస్తూ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో భోజన విరామ సమయంలో చేపట్టిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాయిని సంఘీభావం తెలిపారు. జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని డిమాండ్ చేశారు. గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్ రావు మాట్లాడుతూ ఎవరైనా సరే ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలపాలే తప్ప దాడులకు పాల్పడడం మంచిది కాదన్నారు. జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ఆకవరపు శ్రీనివాస్ కుమార్, ట్రెస్సా అధ్యక్షుడు భాస్కర్, టీఎన్‌జీవోస్ కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, కత్తి రమేశ్, రాము నాయక్, సారంగపాణి, గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు మురళీధర్‌రెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ పాల్గొన్నారు. కాగా, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హనుమకొండ స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో నిర్వహించిన బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పిల్లలకు బుక్స్, పండ్లు, స్వీట్లు అందించారు. కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు సుచరిత, వసుధ, హరిత పాల్గొన్నారు.

రైతులను బేషరతుగా విడుదల చేయాలి

నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల బాధ్యులు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14: కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలని వీసీకే రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద వీసీకే, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రైతుల పోరాటాన్ని అణచివేయడానికి బీఆర్‌ఎస్ నాయకులపైకి చర్చను మళ్లిస్తున్నారని, రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం గురించి మాట్లాడుతుంటే, రేవంత్‌రెడ్డి అందుకు విరుద్ధంగా పనిచేస్తున్నాడని శ్రీనివాస్ అన్నారు. గద్దర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు కొండ్ర నర్సింగరావు మాట్లాడుతూ లగచర్లలో ఫార్మా కంపెనీలు పెట్టి ఎంతమందిని చంపుతారని ప్రశ్నించారు. భారత్ బచావో నాయకుడు వెంగళ్‌రెడ్డి, డీబీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, వీసీకే వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపల్లి ఆనంద్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి, గద్దర్ విగ్రహ కమిటీ నాయకులు ఎబ్‌నైజర్ పాల్గొన్నారు.

సర్వేను పరిశీలించిన జడ్పీ సీఈవో

వేలేరు, నవంబర్ 14 : మండలంలోని గ్రామాల్లో చేపడుతున్న కులగణన సర్వేను ఎంపీడీవో లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో జడ్పీ సీఈవో విద్యాలత గురువారం పరిశీలించారు. మల్లికుదుర్ల, పీచర, గుండ్లసాగర్, వేలేరులో సర్వే జరిగింది. ఏపీవో విజయ పాల్గొన్నారు.

రైల్వే చట్టాలపై అవగాహన ఉండాలి

కాజీపేట, నవంబర్ 14 : విద్యార్థులకు రైల్వే చట్టాలపై అవగాహన ఉండాలని కాజీపేట రైల్వే ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు అన్నారు. సోమిడిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై రణధీర్‌రెడ్డి, చైల్డ్‌లైన్ సభ్యురాలు రాజ్యలక్ష్మి, మడికొండ పీటీసీ అధికారి సమత, హెచ్‌ఎం నాగరాజు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్‌ఎం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలో శుక్రవారం ఉదయం 12 నుంచి ఒంటి గంట వరకు డయల్ యువర్ ఆర్‌ఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను తెలిపారు. వరంగల్ రీజియన్ పరిధిలోని ప్రయాణికులు 99592 26056 నంబర్‌కు ఫోన్ చేసి బస్సు సర్వీసులపై సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు.

వరంగల్‌లో వెండింగ్ జోన్లు నిర్మించాలి

వరంగల్, నవంబర్ 14 : బల్దియా అధికారులు వరంగల్‌లో వెండింగ్ జోన్లు నిర్మించాలని చిరు వ్యాపారులు విన్నవించారు. గురువారం చిరు వ్యాపారుల సంఘం నాయకులు గజ్జెల లింగమూర్తి నేతృత్వంలో వ్యాపారులు బల్దియా ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

బాధ్యతలు చేపట్టిన మార్కెట్ కమిటీ

కమలాపూర్, నవంబర్ 14 : కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం గురువారంకార్యదర్శి రాజు చేతుల మీదుగా బాధ్యతలు తీసుకున్నారు. చైర్మన్‌గా తౌటం ఝాన్సీరాణి, వైస్ చైర్మన్‌గా దేశిని ఐలయ్య, డైరెక్టర్లుగా గట్టు శ్రీధర్, సముద్రాల కృష్ణ, ఆకినపల్లి భిక్షపతి, వంటకాల అనిల్‌రెడ్డి, కిన్నెర కృష్ణమూర్తి, మిల్కూరి శ్రీనివాస్, ఎండీ యాకూబ్ అలీ, విజేందర్, నిగ్గుల లింగయ్య బాధ్యతలు స్వీకరించారు. గుండపు చరణ్, తౌటం రవీందర్ ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చక్రపాణి

వేలేరు, నవంబర్ 14 : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చక్రపాణిని ఏకగ్రీవంగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చక్రపాణి ప్రస్తుతం ఎర్రబెల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బయోలజీ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కైలాసం, ప్రధాన కార్యదర్శి చింత రమేశ్‌కు చక్రపాణి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం

న్యూశాయంపేట/శాయంపేట/సుబేదారి/ఎల్కతుర్తి, నవంబర్ 14 : జిల్లా వ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. హంటర్ రోడ్డులోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు-1లో బాలల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సెషన్స్ జడ్జి రమేశ్‌బాబు పాల్గొని మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను ధైర్య సాహసాలతో ఎదుర్కోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఒక డ్రాప్ బాక్స్ ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుకు 10 కంప్యూటర్లు, 2 ప్రొజెక్టర్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి క్షామాదేశ్‌పాండే పోక్సో చట్టం గురించి వివరించారు. ప్రిన్సిపాల్ నీరజారెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్‌రెడ్డి, ప్రాంతీయ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. శాయంపేటలోని సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో బాలల దినోత్సవాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో గడ్డం భిక్షపతి, పిన్సిపాల్ రజిని, ఏఎంసీ వైస్ చైర్మన్ రవీందర్, బుచ్చిరెడ్డి, చక్రపాణి, కృష్ణమూర్తి, చిందం రవి పాల్గొన్నారు. అలాగే, పెద్దకోడేపాక పాఠశాలలో హెచ్‌ఎం మాలోత్ సారయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈవో గడ్డం భిక్షపతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వసంత పాల్గొన్నారు. హంటర్ రోడ్డులోని చైతన్య సెంట్రల్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ లక్ష్మి, ఏజీఎం రాజేశ్వర్‌రెడ్డి, కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పాటి నాగబాబు, ఎస్సైలు రావెళ్ల రామారావు, ఉమాకాంత్, కనకచంద్రం పాల్గొన్నారు. కాగా, చైల్డ్‌రైట్స్ ఫోరం ఆధ్వర్యంలో బాలల హక్కులపై వారం రోజులు నిర్వహించనున్న కార్యక్రమాల వాల్ పోస్టర్‌ను అదనపు డీసీపీ రవి నగరంలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. చిల్డ్రన్స్ డే పురస్కరించుకొని పోలీసుల ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలోని కార్మెల్ పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు నల్ల రంగు దుస్తులతో 'సే నో టూ డ్రగ్స్' ప్లకార్డులతో నినాదాలు చేశారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులు వేసిన నాటకం ఆకట్టుకుంది. కార్యక్రమంలో సీఐ పులి రమేశ్, ఎస్సై గోదారి రాజ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ విఠల్, బక్కయ్య, కానిస్టేబుల్ సారంగపాణి పాల్గొన్నారు.

శాయంపేట : సోషల్ వెల్ఫేర్ గురుకులంలో బాలల దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎస్‌ఆర్

ఎల్కతుర్తి : విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎల్కతుర్తి సీఐ రమేశ్, ఎస్సై రాజుకుమార్

షైన్ స్కూల్‌లో చిల్డ్రన్స్‌డే

చిన్నారులతో మాట్లాడుతున్న పాఠశాల యాజమాన్యం

హనుమకొండ, నవంబర్ 14 : బాలసముద్రంలోని షైన్ హైస్కూల్‌లో గురువారం చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, ప్రైమరీ స్కూల్ కరస్పాంటెండెంట్ మూగల రమ, డైరెక్టర్ రాజేందర్, ప్రిన్సిపాల్ సబిత పాల్గొని చిన్నారుల ప్రతిభను కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలతో చిన్నారుల్లో ఆలోచన శక్తి మెరుగువుతుందన్నారు. అలాగే, ప్రతి విద్యార్థిని ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు.

సన్ షైన్ పాఠశాలలో..

వివిధ వేషధారణల్లో చిన్నారులు

హనుమకొండ, నవంబర్ 14 : హనుమకొండ భవానీనగర్‌లోని సన్ షైన్ ప్లే స్కూల్లో 'బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రైతులు, డాక్టర్స్, ఫ్రీడమ్ ఫైటర్స్, టీచర్స్, సైనికులుగా చిన్నారులు వేషధారణ చేసి, అలరించి ప్రత్యేకంగా నిలిచారు. కార్యక్రమంలో టీచర్లు శ్రీలేఖ, సునీత, శిల్ప, విశాల, కుసుమ లిఖిత, మాధవి, రమ్య, నవ్య తల్లిదండ్రులు, స్కూల్ డైరెక్టర్ నరేశ్‌గుప్తా పాల్గొన్నారు.

'ఆర్బిట్'లో స్వయం పాలన దినోత్సవం

విద్యార్థులతో అధ్యాపకులు

హసన్‌పర్తి, నవంబర్ 14 : ఎల్లాపూర్ శివారులోని ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో బాలల దినోత్సవం అలాగే స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపన్యాసం, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హరికారెడ్డి, ఇన్‌చార్జి వాసుదేవరెడ్డి, మధుకర్, కల్యాణి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

సయ్యద్ అలీ

ఐశ్వర్య

శాయంపేట, నవంబర్ 14 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్-17 బేస్‌బాల్ పోటీల్లో మండలంలోని నేరేడుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సయ్యద్ అలీ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం అల్లం మాధవి, పీడీ తరంగిణి గురువారం తెలిపారు. అలాగే ఐశ్వర్య అండర్-14 విభాగంలో ఎస్‌జీఎఫ్ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్‌లో మెడల్ సాధించినట్లు చెప్పారు. విద్యార్థులకు హెచ్‌ఎం, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ఆత్మకూరు : పెద్దాపురంలో కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు/దామెర/నడికూడ, నవంబర్ 14 : రైతులను రాజు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం పెద్దాపురంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో, నడికూడ మండలంలోని నడికూడ, నార్లాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే దామెర మండలం ఊరుగొండలోని పెద్దాపురం పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు అధ్యక్షతన పీఏసీఎస్‌ల ఆర్థిక పరిస్థితి-రుణాలమాఫీపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగం, పంటల మార్పిడిపై గ్రామాల్లో అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు. పెద్దాపురం పీఏసీఎస్ పరిధిలో మరో 420మంది రైతులకు రుణమాఫీ కాలేదని, జాబితా రూపొందించి వెంటనే అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో డీఆర్డీఏ ఏపీడీ సుధీర్, డీపీఎం ప్రకాశ్, ఆర్డీవో నారాయణ, తహసీల్దార్లు నాగరాజు, జ్యోతివరలక్ష్మీదేవి, పీఏసీఎస్ చైర్మన్లు రాజు, వైస్ చైర్మన్ అంబాటి రాజస్వామి, డీసీవో నీరజ, నోడల్ అధికారి దేవేందర్‌రెడ్డి, రవీంద్ర, సీఈవో శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వేయిస్తంభాల రుద్రేశ్వరుడికి 'లక్ష బిల్వార్చన'

నేడు కార్తీకపౌర్ణమి.. లక్ష దీపోత్సవం

రుద్రేశ్వరస్వామి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : వేయిస్తంభాల ఆలయంలో రుద్రేశ్వరస్వామికి మారేడు దళాలతో ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, అర్చకులు మణికంఠ శర్మ, ప్రణవ్‌శర్మ లక్ష బిల్వార్చన నిర్వహించారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామికి సామూహిక రుద్రాభిషేకాలు, లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ వెంకటేశ్వర్లు పాల్గొంటారని చెప్పారు. అనంతరం కుడా గార్డెన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వెంకటయ్య తెలిపారు.

'స్వచ్ఛ ఆటోడ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి'

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 14 : ఔట్‌సోర్సింగ్ ద్వారా స్వచ్ఛ ఆటోడ్రైవర్స్ అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తూ పర్మినెంట్ ఐడీ నంబర్ ఇవ్వాలని స్వచ్ఛ ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు పల్లెబోయిన మురళీకృష్ణ, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర చంద్రమౌళి డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కమిషనర్ వెంటనే స్పందించి, కనీస వేతనం రూ.22,500 చెల్లించాలన్నారు. సమావేశంలో పిల్లి క్రిస్టోఫర్, వక్కల కుమార్, కాందారి సుభాష్‌చంద్రబోస్, బుర్రి విజయ్‌కుమార్, సురేందర్, పోగుల సాంబరాజు, గడ్డమీది శ్రీనివాస్, రేణుకుంట్ల సుమన్, వీర మొగిలి, అజ్మీరా మోహన్, గూడెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కిట్స్‌లో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

హసన్‌పర్తి, నవంబర్ 14 : కిట్స్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ప్రారంభించి, లైబ్రరీ సమాచార బ్రోచర్‌ను ఆవిష్కరించినట్లు ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ వేడుకలు ఈ నెల 20 వరకు జరుగనున్నట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్ వేణుమాధవ్, లైబ్రేరియన్ ఇంద్రసేనారెడ్డి, పీఆర్వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.